క్లుప్తంగా

విద్యుత్ సమస్య తీరింది

మరిపెడ : మరిపెడలోని దళితకాలనీలో 10, 11 వార్డుల్లో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ విద్యుత్ సమస్యలు తీరింది. దళిత కాలనీలో రెండు వార్డులలో గురువారం రెండు చోట్ల 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌లు అమర్చి ప్రారంభించారు. దీంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశు రాములు మున్సిపల్ సమావేశాలు జరిగిన ప్రతిసారి సమావేశం దృష్టికి తీసుకరాగా ఇన్నాళ్లకు విద్యుత్ అధికారులు, మున్సిపల్ పాలకులు కదలి వచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ గుగులోత్ సింధూర, వైస్‌చైర్మన్ బుచ్చిరెడ్డి, కమిషనర్లతో పాటు ట్రాన్స్‌కో ఏఈ పావని, లైన్‌మెన్లు, ఇతర అధికారులు మైమూద్, యాకయ్య, బానోతు బీకోజీ, రమణయ్య, నాగమల్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

గుంతలో దిగబడిన డీసీఎం



గంగారం : మండలంలోని తిరుమలగండి–పోలారం ప్రధాన రహదారి పక్కనే ఇటీవల పైపు లైన్ ఏర్పాటు చేసేందుకు గుంత తవ్వి పూడ్చారు. అయితే గురువారం సాయంత్రం ఆ రహదారిపై వెళ్తున్న డీసీఎంకు ఎదురుగా మరో వాహనం రావడంతో రోడ్డు దిగింది. దీంతో డీసీఎం పైపులైన్ గుంతలో దిగబడి రోడ్డుకు అడ్డంగా ఉండడంతో వచ్చిపోయే వాహనాల రాకపోకలు నిలిచిపోయారు. పూనుగొండ్లకు నైట్ హాల్ట్ వెళ్లే బస్సు అక్కడే నిలిచిపోయింది.

ఘనంగా బోనాలు



కురవి : మండలంలోని నల్లెల్ల శివారు గాజతండా జీపీ పరిధిలోని టేకుల తండాలో గురువారం భ్రమరాంబికా దేవి సమేత మల్లికార్జున స్వామి ఆలయం పక్కన ఉన్న ధన మైసమ్మ తల్లికి మహిళలు బోనాలను సమర్పించుకున్నారు. బోనాలతో తండా నుంచి గుడి వరకు ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ధరంసోత్ కల్పన, అశ్విని, శాంతి, తేజావత్ హస్లీ, బానోత్ కాంతి, రజిత, శబూంతి, బుజ్జి, లక్ష్మీ, భక్తులు పాల్గొన్నారు.

21న గురుపౌర్ణమి

గూడూరు : మండల కేంద్రంలోని షిరిడీ సాయి బాబా మందిరంలో ఈనెల 21వ తేదీ (ఆదివారం) గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి ఆశిశ్‌పాండ్యే తెలిపారు. స్థానిక సాయిబాబా ఆలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమై, 7 గంటల నుంచి సాయి బాబా మూలవిరట్ విగ్రహానికి భక్తులచే 11.30 గంటల వరకు పాలాభిషేకంతో అర్చన, అష్టోత్తర పూజలు జరుగుతాయని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు హారతి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు అన్నదానం ఉంటుందన్నారు. భక్తుల అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దీవెనలు పొందాలని ఆయన కోరారు.


స్కూల్ బ్యాగుల పంపిణీ



గూడూరు : సేవా రంగంలో డాక్టరేట్ పొందిన ఉమ్మడి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన తేజావత్ వినీత్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ మౌనిక దిలీప్‌నాయక్ సమక్షంలో గురువారం మండలంలోని ఏపూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ మండలంలోని గుండెంగకు చెందిన వినీత్‌నాయక్ చదువుకుంటూ సేవా రంగంలో డాక్టరేట్ పొందాడని, ఇప్పుడు కల్లెడలో ఉంటున్నాడని తెలిపారు.

భౌ.. భౌ

● శునకాలతో బెంబేలు



గార్ల : మండలంలో శునకాల (కుక్కలు) బెడద ఎక్కువ అవుతోంది. వీటి నివారణకు సంబంధిత పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రతీరోజు ఎవరో ఒకరు కుక్క కాటుతో స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రికి వచ్చి వ్యాక్సిన్ తీసుకుంటున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని ఆయా గిరిజన తండాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి సమయాల్లో ఇళ్లనుంచి బయటికి వెళ్లాలంటే కుక్కల భయానికి బయటికి వెళ్లలేక పోతున్నామని తండావాసులు పేర్కొంటున్నారు. ప్రతీరోజు కుక్కకాటుతో గార్ల ప్రభుత్వ ఆస్పత్రికి 2 లేదా 3 కేసులు వస్తున్నాయని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ సిబ్బంది స్పందించి మండలంలో కుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



కురవి: సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



డోర్నకల్: ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ రాంచంద్రునాయక్, కాంగ్రెస్ నాయకులు

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

మహబూబాబాద్ అర్బన్/ మహబూబాబాద్ రూరల్/గూడూరు/తొర్రూరు రూరల్/ నెల్లికుదురు/ కురవి/ కేసముద్రం/నర్సింహులపేట/ గంగారం / డోర్నకల్/ చిన్నగూడూరు/పెద్దవంగర /దంతాలపల్లి /గార్ల/బయ్యారం /కొత్తగూడ : రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు గురువారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను అధికార యంత్రాంగం, రైతులు, నాయకులు వీక్షించారు.



గూడూరులో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్ తదితరులు



నర్సింహులపేట: అంబేడ్కర్ సెంటర్‌లో..



గార్ల: నెహ్రూసెంటర్‌లో..



తొర్రూరు: మాటేడులో ఎడ్లబండిపై ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నాయకులు



మహబూబాబాద్ అర్బన్: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నవీన్, తదితరులు

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి



కురవి : వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్‌లు



నెల్లికుదురు: తహసీల్దార్‌కు..

కురవి : ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ కోరారు. గురువారం ముదిరాజ్‌లను బీసీ–ఏలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ముదిరాజ్ జనాభా ఉందని వారు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వివరించారు. అనంతరం తహసీల్దార్ సునీల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కట్ల కరుణాకర్, కొణతం చిన్నసత్యం పాల్గొన్నారు. కాగా సీరోలు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

హామీలు అమలు చేయాలి

నెల్లికుదురు : ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం దుర్గేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ముదిరాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంబేడ్కర్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీఏలకు చేర్చి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండ వెంకన్న, ఐలయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ–ఏ లోకి మార్చాలి

డోర్నకల్ : ముదిరాజ్ కులస్తులను బీసీ–డీ నుంచి బీసీ–ఏ కు మార్చాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో డాక్టర్ రాంచంద్రు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాయకులు మారబోయిన రాంభద్రం, నాయకులు నీలం కృష్ణ, ఆంజనేయులు, రెడ్డబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



నెల్లికుదురు : జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటకాలను తహసీల్దార్ కోడిచింతల రాజు గురువారం ఎంఈఓ రాముతో కలసి తనిఖీచేశారు. ఆ పాఠశాల హెచ్‌ఎం రవి మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం అన్నం సక్రమంగా కావడంలేదని, ఒక బస్తాకు సుమారుగా 5కిలోల బియ్యం తక్కువ వస్తున్నట్లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.

పరామర్శ



మరిపెడ రూరల్ : మరిపెడ మండలం నీలికుర్తికి చెందిన సీనియర్ అడ్వొకేట్ తొట్టి జానకీరాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ జానకీరాములు చిత్రపటానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నెహ్రూసెంటర్ : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో ఎమ్మెల్సీ సీడీపీ నిధుల నుంచి రూ. 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు గురువారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

వారోత్సవాలను విజయవంతం చేయాలి



పీఆర్టీయూ సభ్యత్వం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు భద్రినారాయణ

మహబూబాబాద్ అర్బన్ : జిల్లాలోని అన్ని మండలాల్లో పీఆర్టీయూ 2024–25 సంవత్సరం సభ్యత్వ నమోదు వారోత్సవాలను విజయవంతం చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రినారాయణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రినారాయణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సాధిస్తామని, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల విషయంలో అనేక కోర్టు కేసులు ఉన్నప్పటికి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఒప్పించి పదోన్నతులు, బదిలీలు ఇప్పించడం జరిగిందన్నారు. మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామోజీ నాయక్, బాధ్యులు ఉమాదేవి, శ్యామల దేవి, కనకయ్య, హలీయా నాయక్, నాయకులు చిట్టిబాబు, విజయ్, ప్రవీణ్, సుజాత, శ్రీనివాస్, విజయ కుమారి పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన ఉండాలి

నెహ్రూసెంటర్ : విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఈ జె.నరేష్ గురువారం తెలిపారు. దుస్తులను ఆరవేసే జేఐ దండెం పై నుంచి విద్యుత్ వైర్లు వెళ్లడం వలన విద్యుత్ షాక్ గురవుతున్నారని ప్లాస్టిక్ దండమును ఉపయోగించుకోవాలన్నారు. ఇంటి ముందు వేసే ఇనుప రేకులకు విద్యుత్ వైర్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంట్లో, వ్యవసాయ క్షేత్రాల వద్ద నాసిరకం వైరింగ్ వల్ల మోటార్ల వద్ద ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. తడిచిన చేతులతో మోటార్లను తాకరాదని, ఏదేని రిపేర్ ఉంటే మెకానిక్, ఎలక్ట్రిషియన్‌ను సంప్రదించాలని, సొంతంగా రిపేర్లు చేస్తూ విద్యుత్ ప్రమాదాలకు గురికావొద్దన్నారు. ఇంట్లో, వ్యవసాయ క్షేత్రాల్లో, ఇతర ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎర్తింగ్ చేసుకోవాలని సూచించారు. పశువులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

తాగునీటి శుద్ధియంత్రం అందజేత



నెల్లికుదురు : మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్‌లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అదే పాఠశాలలో చదువుకున్న 1999–2000 సంవత్సరం పూర్వపు విద్యార్థులు రూ.లక్ష విలువ చేసే తాగునీటి శుద్ధి యంత్రం, ఫ్రీజర్‌ను గురువారం అందజేశారు. ఈ యంత్రాన్ని తహసీల్దార్ కోడిచింతల రాజు, ఎస్సై క్రాంతికిరణ్, ఎంఈఓ గుగులోత్ రాము, హెచ్‌ఎం రవి, ఎస్‌ఎంసీ చైర్మన్ మమత చేతుల మీదుగా ప్రారంభించారు.

నగదు పురస్కారం అందజేత

డోర్నకల్ : ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే తాను మెడిసిన్ సీటు సాధించానని రాము తండాకు చెందిన స్వచ్ఛశ్రీ తెలిపింది. డోర్నకల్‌లో బ్రిలియంట్ పాఠశాలలో గురువారం అదనపు తరగతి గదులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ పాఠశాలలో చదివిన స్వచ్ఛశ్రీను సన్మానించి నగదు పురస్కారం అందించారు.

‘ఆశ’లకు కనీస వేతనం చెల్లించాలి



కురవి: కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేసి సన్మానిస్తున్న ఆశ వర్కర్లు



మరిపెడ: వినతిపత్రం ఇస్తున్న ఆశ కార్యకర్తలు

మరిపెడ : ఆశ కార్యకర్తలకు కనీస వేతన రూ. 26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించారు. అనంతరం స్థానిక వైద్యాధికారి రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆశ కార్యకర్తలు కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి వైద్యసేవలందించారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అయినాల ఉపేంద్ర, మంగమ్మ, నిర్మల, వసంత, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల వినతి

కురవి : మండల కేంద్రంలో సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి హాజరైన సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు తమ సమస్యలపై గురువారం వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథిరెడ్డి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ పుచ్చకాయల రజని, కొత్త పల్లి చంద్రకళ, జ్యోతి, నాగలక్ష్మి, విజయ, రేణుక, సునీత, సరిత, మాధవి, మమత పాల్గొన్నారు.

‘అమ్మ మాట-అంగన్‌వాడీ బాట’ ర్యాలీ



డోర్నకల్: అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలు ర్యాలీ



కురవి: సీరోలు మండలం తాళ్లసంకీసలో..

గార్ల : మండలంలోని దంపకం బజార్ అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్లు గురువారం నిర్వహించారు. తొలుత కార్యక్రమం పుస్తకాలను అంగన్‌వాడీ టీచర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీచర్లు పద్మ, సరిత, సుజాత, కృష్ణకుమారి, శ్రీలక్ష్మి, రోజా, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

డోర్నకల్ : యాదవనగర్‌లో గురువారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నీరజారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు వాణి, వరలక్ష్మి, భద్రకాళి, సరిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కురవి : సీరోలు, కురవి మండలాల్లోని తాళ్లసంకీస, సూదనపల్లి గ్రామాల్లో గురువారం అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తాళ్లసంకీసతోపాటు బిల్లా తండాలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వనజ, మంగతాయి, ఉపాధ్యాయులు రాజేందర్, సంధ్యారాణి, ఆయాలు ఉమ, లత, సెక్రటరీ ఠాగూర్ పాల్గొన్నారు. అలాగే సూదనపల్లి గ్రామంలో చిన్నారులకు యూనిఫాం అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, నాగేంద్ర, ఆయా లక్ష్మీ పాల్గొన్నారు.

జాతీయ రహదారి మరమ్మతుకు కృషి



మరిపెడ: గుంతలను పూడ్చివేస్తున్న పోలీసులు



తొర్రూరు రూరల్: మడూరులో..

తొర్రూరు రూరల్ : డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు సీఐ సంజీవ, ఎస్సై జగదీశ్ తెలిపారు. గురువారం మండలంలోని నాంచారీమడూరు నుంచి మాటేడు వరకు జాతీయ రహదారిని నేషనల్ హైవే ఇంజనీర్ కిరణ్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైవే రోడ్డంతా గుంతలుగా ఉండడం ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

గుంతల పూడ్చివేత

మరిపెడ : మరిపెడలోని జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఒకరు మృతిచెందిన సంఘటనతో మరిపెడ పోలీసులు స్పందించి గుంతలు పూడ్చివేశారు. ఎస్సై సంతోష్ తన సిబ్బంది. స్థానికుల సాయంతో సిమెంట్ కంకర కలిపి గుంతలున్న చోట పూడ్చి వేయించారు. పోలీసులకు స్థానికులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

డోర్నకల్ : విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ కోరారు. స్థానిక సెయింట్ ఆగ్నేస్ పాఠశాలలో జరిగిన చిల్డ్రన్స్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఎన్నికైన విద్యార్థుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, పాఠశాల కరస్పాండెంట్ ఆంటోని పసాల, ప్రిన్సిపాల్ హెలెన్‌రాణి, తహసీల్దార్ కృష్ణవేణి, సీఐ ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

కురవి : మండలంలోని బలపాల శివారు లింగ్యా తండా పాఠశాల హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. గురువారం లింగ్యాతండా పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం, గుడ్లు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్కువ మంది విద్యార్థులున్న స్కూల్‌కు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపించాలన్నారు.

ఉద్యమకారులను ఆదుకోవాలి



కేసముద్రం : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎన్నో ఉద్యమాలు చేసి, కేసుల పాలైన మలిదశ ఉద్యమకారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదుకోవాలని ఉద్యమకారులు చాగంటి కిషన్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద రైతు రుణమాఫీ పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికి 150 గజాల స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10లక్షల అందజేయాలని ఆయన కోరారు. వేం నర్సింహారెడ్డి, బాలమోహన్, సోమారపు వెంకటయ్య, తోట సుధాకర్, కొమురయ్య, సూర్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష రద్దు చేయాలి



మహబూబాబాద్ అర్బన్ : గ్రూప్–2, 3లో ఉద్యోగ ఖాళీల సంఖ్యను పెంచాలని లేనిపక్షంలో ఆయా పరీక్షను రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఎదుట గురువారం ఎస్‌ఎఫ్‌ఐ సంఘం నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పట్ల మధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రజలను మోసం, అన్యాయం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అన్యాయం చేస్తోందన్నారు. పరీక్షలు వాయిదా వేయకపోతే అధిక సంఖ్యలో నిరుద్యోగులతో ఉద్యమాలు చేస్తామన్నారు. జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతిబసు, నాయకులు గుండ్ల రాకేష్, కళ్యాణ్, సంజయ్, మహేష్, వినయ్, నిరుద్యోగులు పాల్గొన్నారు.